# అనుభూతం

వీరభద్రరావ్ పమ్మి

**కాంతారావు ఆమెని మోసంచేసాడని తర్వాత ఎవరో చెప్పారు. మళ్ళీ ఇన్నాళ్ళకి కనిపించింది సరళ.... ఒక్క బలహీన క్షణంలో మనిషి తీసుకునే నిర్ణయం జీవితాన్ని ఎంతగా మార్చేస్తుంది..? ఆ రాత్రి పడుకునే ముందు డైరీలో రాసుకున్నాను- సరళ కనిపించి, ఇంటికి తీసి కెళ్ళింది.**

లేపాక్షి ఎంపోరియం దగ్గర ఆటో దిగుతుంటే ఆరోజు ఉదయం శోభతో జరిగిన సంభాషణ మళ్ళీ జ్ఞాపకమొచ్చింది. శోభకి ఎలాచెప్తే అర్థమౌతుందో నాకు తెలియడం లేదు. నామాట వినకూడదన్న మొండితనమో, లేక మూర్ఖత్వమో అర్థంకాదు. మర్నాడు శోభ పుట్టినరోజు. మా పెళ్ళయ్యాక వచ్చిన ఆమె మొదటి పుట్టినరోజు.

"పుట్టినరోజుకి నీకేం ప్రెజెంట్ కావాలి?" అనడిగితే తడుముకోకుండా "చీర" అంది. పెళ్ళికి తను కొనుక్కున్న చీరలు, తర్వాత పండగలకి నేనుకొన్న చీరలు అల్మైరా నిండా ఉన్నాయి.

"చీరలున్నాయికదా- వేరే ఏదైనా అడుగు- కొంటాను". అన్నాను. చీరే కావాలి గాక కావాలి-అంది.

చెప్పేది అప్పుడు అర్థం చేసుకోదు. అంత చీరలపిచ్చి ఏమిటో అర్థంకాదు. చివరికి రెండొందలు చేతిలో పెట్టి "నీకే చీరకావాలో వెళ్ళి కొనుక్కో" అన్చెప్పి ఆఫీసు కెళ్ళి పోయాను.

నాకు చిన్నప్పట్నుంచి ఉన్న కోరిక రోజంతా మనసులో మెదుల్తూనే ఉంది. పెళ్ళయ్యాక పెళ్ళాం మొదటి పుట్టినరోజుకి గంధపు చెక్కతో చేసిన రాధాకృష్ణుల విగ్రహం కొని వ్వాలని నా చిరకాల వాంఛ.... చీర, విగ్రహం రెండూ కొనిచ్చే తాహతు నాకు ఉంది. కాని చీర విగ్రహాన్ని డామినేట్ చేసి నా త్రిల్లుని చంపేస్తుంది....

అయినా రాధాకృష్ణులవిగ్రహం కొనిస్తాను. శోభ రియాక్షన్ ఎలా వున్నా-నాకు తృప్తి మిగుల్తుంది.

కౌంటర్లో డబ్బు కట్టేసి, పాకెట్ తీసుకుని బైటకొస్తున్నాను. ఎవరో నా పేరుపెట్టి పిల్చారు. వెనక్కి తిరిగాను....

సరళ....

ఆమెను గుర్తుపట్టడానికి నాకు రెండు మూడు నిముషాలు పట్టింది. ఆమె నా మొహంలోకి ఆత్రంగా చూస్తూ దగ్గరగా వచ్చింది- "జ్ఞాపకమున్నానా?" అనడిగింది.

"ఆ(...."

సరళ బాగా మారిపోయింది. కాసంత ఒళ్ళు చేసింది. నిగనిగ లాడుతున్న శరీరం. మేకప్ కాస్త ఎక్కువగానే చేసుకుంది.

నా గురించి చాలా అడిగింది. నా ఉద్యోగం గురించి, నా పెళ్ళిగురించి ఎన్నో ..అడిగింది.

"మా ఇంటికి వెడదాం రా"

"మీ ఇల్లెక్కడా?"

"అవన్నీ చెబ్తాను గానోయ్ ..." చనువుగా అంది.

"తర్వాతొస్తాను.... మీ ఇంటి అడ్రస్ ఇయ్యి.... ఇప్పటికే బాగా లేటయిపోయింది" అన్నాను.

"ఇంకాస్త లేటయినంత మాత్రాన మీ ఆవిడేం బెంగ పెట్టుకోదులే-" మరీ బలవంతం చేసింది.

ఒప్పుకోక తప్పింది కాదు. ఆటో ఎక్కాం.

ఆమె సంజీవరెడ్డి నగర్‌లో వుంటోంది. ఆటోలో తనగురించి చాలా చెప్పింది.

"ప్రస్తుతం ఓ కంట్రాక్టరుతో ఉంటున్నాను".

సరళ జీవితం పూర్తిగా అర్థమైంది.

ఆటో సంజీవరెడ్డి నగర్లో వాళ్ళింటిముందు ఆగింది తాళంతీసి వాళ్ళింట్లోకి తీసికెళ్ళింది.

లైట్లు వేసింది....

ఇలు చాలా అధునాతనంగా ఉంది. సోఫా సెట్, టి.వి. ఫ్రిజ్....అన్ని హంగులూ ఉన్నాయి.

"మీ వారు...."

"ఆయనకెన్నో బిజినెస్సులున్నాయి. వాళ్ళ ఊళ్ళో సంసారం కూడా వుంది. అన్ని బిజినెస్సుల మధ్య-రెండు సంసారాల మధ్య తిరుగుతూ ఉంటారు".

సరళ నవ్వింది.

ఆ నవ్వులో ఏ బాధ వున్నట్టు కనబడదు. జీవితాన్ని, దాని తాలూకు వేల్యూస్‌ని చాలా తేలికగా తీసుకునే మనిషి... అంతకన్నా వేరే దారి లేకనో....

అనుక్షణం బాధపడుతూ బతకడం కన్నా, జీవితానికి అనుగుణంగా ఆనందంగా బతికెయ్యడం మంచిది-బహుశా సరళ ఆనందం వెనకాల రహస్యమిదేనేమో?

అయినా తనే చేతులారా చేసుకుంది....


కాఫీ కలిపి ఇచ్చింది...

వాళ్ళింటికెళ్ళి, కాఫీతాగి మధ్యలో వెళ్ళొస్తానని ఎన్నోసార్లన్నాను. నాకేమిటో అసీజీ.... నాకే తెలియదు ఎందుకో?

ఏదైనా గిల్ట్ ఫీలవుతున్నానా?...ఏమో.... నేను వెడతానని లేచినప్పుడల్లా ఆమె ఉండమని బలవంతపెడుతుంది,

"మీ ఆవిడ బెంగ పెటుకుంటుందా?"

"మీఆవిడ ఎక్కడికెళ్ళావనినిలదీస్తుందా?"




"మీ ఆవిణ్ణి ఎవరేనా ఎత్తుకుపోతారా?"

సరళా మా ఆవిడమీద జెలసీ ఫీలవు తోందా? చాలా విచిత్రమైంది ఆడాళ్ళ మన స్తత్వం.

ఇదరం కబుర్లు చెప్పుకుంటున్నాం.... కాలేజీ రోజుల గురించి, అప్పట్లో మాతో చదువుకున్న వాళ్ళ గురించి, అప్పటి మా పరి స్థితి గురించి ...

సరళ బైటికెళ్ళి చూసి వచ్చింది. నాకేం అర్థం కాలేదు. లోపలికొచ్చి తలుపు వేసి గడియ పెట్టింది....

వచ్చి సోఫాలో నా పక్కనే కూర్చుంది. నా కళ్ళలోకి చూస్తోంది. నేను గోడమీదున్న త్రైలవర్ణ చిత్రం వైపు చూస్తున్నాను. ఆమె నా మెడచుట్టూ చెయ్యివేసి

"ఈ రాత్రికి ఇక్కడ ఉండిపోకూడదూ?" అంది.

"కాదు. నేను వెళ్ళాలి".

"పోనీ అలాగే వెళ్ళిపోదువులే- ఇక్కడ భోంచేసి నాతో...."

ఆమె కళ్ళల్లో కొంటెతనం.

"సారీ.... నాకిష్టం లేదు. అయినా నువ్వి యిన్ని మోసం చెయ్యడం బాగాలేదు".

వెసం తాళి కట్టించుకోలేదు. వేరే దారిలేక ఆ ముసలాయనతో ఉంటున్నాను. ఆయనకి నాఅంత కూతురుంది".

ఆ మాటలకి నాకు బాధ కలిగింది. సరళ మీద జాలి కలిగింది. కాని కోరిక కలగలేదు - నాకిష్టం లేదు.

వెడతానని లేచాను.

"ఏవీ మారలేదన మాట. అప్పటిలాగే- బుద్ధూలాగే ఉండిపోయావ్...."

నాకోపం రాలేదు.

"నాకొన్ని ప్రిన్సిపల్స్ ఉన్నాయి. నువ్వేం అనుకున్నా సరే ..."

ఆమె మొహంలో నిస్పృహ కనిపించింది.

అంతలోనే నాకు దగ్గరగా వచ్చి-నన్ను బలవంతంగా దగ్గరగా తీసుకుని పెదాలు ముందుకు జాపి....

నేను దూరంగా జరిగాను.

తలుపు తీసుకుని బైటికి వచ్చాను. నేను వచ్చేస్తుంటే

"నీకెప్పుడు గావాలనుంటే అప్పుడేరా.... ఆయన నెలకి ఇరవై రోజులు ఇక్కడ ఉండరు".

నేనేం సమాధానం చెప్పలేదు. వడివడిగా వచ్చేశాను. పెంటర్లొకొచ్చి ఆటో ఎక్కుతున్నప్పుడు మాత్రం అనుకున్నాను"

"ఇంకేప్పుడూ రాను".

నాలో నేనే అనుకున్నాను.

* * *

సరళ....

నాతో బి.ఎస్సీ చదువుతుంది. మా ఇంటి కెదురుగా ఉండేవాళ్ళు. తండ్రి బ్యాంక్‌లో ఆఫీసర్. బాగా కలిగిన కుటుంబం.... దానితాలూకు నిర్లక్ష్యం బాగా కనిపించేది.

పుస్తకాలకని, రికార్డులకని మా ఇంటికి తరచుగా వచ్చేది. మెల్లగా పుస్తకాలో ప్రేమ లేఖలు పెట్టివ్వడం మొదలెట్టింది.

నా నుంచి ఏ సమాధానమూ లేదు. ఆమె ఉత్తరాలు చించేసి ఊరుకునేవాణ్ని.

అవి నా జీవితంలో చీకటిరోజులు....

ఉన్న పాతసైకిల్ కి పంచరయినా, జీతం కట్టాల్సినరోజు వచ్చినా, హడలి, వణికిపోయి భయపడిపోయేరోజులు....

అప్పట్లో నా ధ్యేయం ఒక్కటే...

చదువుకోవాలి- జీవితంలో ఎదగాలి జీవితమంటే ఉన్న భయాన్ని పోగొట్టుకోవాలి అంతే!

ఆ తర్వాత సరళ గురించి, మా క్లాసులో చదివే కాంతారావు గురించి ఎన్నో కథలు చెప్పుకున్నారు. గోడల్నిండా వాళ్ళగొడవలే..

కొద్దిరోజులకే కాంతారావు, సరళ మాయమైపోయారు. ఇదంతా జరిగి ఆయిదేళ్ళయిపోయింది.

కాంతారావు ఆమెని మోసం చేసాడని తర్వాత ఎవరో చెప్పారు. మళ్ళీ ఇన్నాళ్ళకి కనిపించింది సరళ....

ఒక్క బలహీన క్షణంలో మనిషి తీసుకునే నిర్ణయం జీవితాన్ని ఎంతగా మార్చేస్తుంది....!



## అభ్యంతరం

"మా నాన్న మనపెళ్ళికి అభ్యంతరం చెబుతున్నాడు" అంది సునీత సురేష్‌తో.

"మన ప్రేమకి అభ్యంతరం చెప్పలేదుగా....నో ప్రాబ్లమ్...." అన్నాడు సురేష్.

—ఎమ్. సీత (శ్రీశైలం)

# ప్రమాదాలు - ఫస్ట్ ఎయిడ్

డాక్టర్ శ్రీరంగం

# ఆగిపోయిన గుండె తిరిగి కొట్టుకుంటుందా?

గుండె సాధారణంగా ఆగిపోదు. అదేగాని ఆగిపోతే రక్తప్రసారం నిలిచిపోయి శరీరంలోని ముఖ్యాంశాలకు ప్రాణవాయువు అందక, ప్రాణం పోవడం సంభవిస్తుంది.

గుండె స్పందన నిలిచిపోగానే శరీరంలోని ముఖ్య భాగాలు మెదడు (బ్రెయిన్), గుండె, మూత్రపిండాలు నిమిషాలో మరణిస్తాయి.

వైవాటిలో అతి సున్నితం బ్రెయిన్. అందుకే మిగతావాటి కన్నా ముందరే అందులో శాశ్వతమయిన మార్పులు సంభవిస్తాయి.

ఊపిరి తిత్తులలో ప్రాణవాయువు కలిసిన రక్తం గుండెకు చేరితే, దాన్ని శరీరంలో అన్ని భాగాలకు అందేలా పంపు చేయడం గుండె పని.

గుండె జబ్బులు కలవాళ్ళలో గాని, వయసు చెల్లినవాళ్ళలో గాని—యీ గుండె బలహీనతి చెంది, క్రమేపీ పంపుచేసే శక్తి కోల్పోయి ఆగిపోతుంది.

కాని గుండె జబ్బు లేకుండా, గుండెకు సంబంధించని కారణాల వల్ల కాక-గుండె ఆగిపోతే దాన్ని స్పందన చేయించే ప్రక్రియను 'కార్డియాక్ మెసాజ్' అంటారు. ఇది ఛాతి ఉపరితలం మీదనించి చేసినప్పుడు 'ఎక్స్టర్నల్ కార్డియాక్ మెసాజ్' అవుతుంది.

దీన్ని మొట్టమొదటిసారిగా 1858లో చేయడం జరిగింది. అప్పటినించి యిప్పటివరకూ (బహుకొద్ది మార్పులతో) అతి స్వల్ప కాలంలో, అందుబాటులో వుండే ఏ మనిషి అయినా దీన్ని చేసి ఆగిపోయిన గుండెల్ని తిరిగి కొట్టుకొనేలా చేసే అతి ముఖ్య సాధనం అయింది.

అస్వస్థతకాని గుండె ఆగిపోయిందంటే, దానికి కారణమంటూ ఉండాలి.

ఊపిరి తీసుకునే మార్గంలో ఆటంకాలు కలిగినా, అధికంగా రక్తస్రావం అయినా, ఎలక్ట్రిక్ షాక్ నీళ్ళలో మునిగిపోవడంవల్ల విషగాలులు పీల్చినా, విషపదార్థాలు తిన్నా-గుండె ఆగిపోవడం జరుగుతూంటుంది. గుండె ఆగిపోయిన ఏడు లేక ఎనిమిది సెకండ్లలో- మెదడుకి రక్తప్రసారం లేకపోవడం వించి స్పృహపోవడం జరుగుతుంది.

నాలుగు సెకండ్లలో ఇ.సి.జి.లో మార్పులు సంభవిస్తాయి. ఈ మార్పులు సెకండు సెకండుకూ అధికం అవుతూ 20 లేక 30 సెకండ్లలో యి. సి. జి. గ్రాఫ్ గీతలా కావడం జరుగుతుంది.

అందుకే అలాటి సమయంలో క్షణక్షణం ఎంతో విలువైంది.

ఆందోళనగా వుండే అలాంటి వాతావరణంలో నిమిషాలు కూడా క్షణాల్లా అనిపిస్తాయి. అందుకే పేషంటు పరిసరాలను సయితం మార్చకుండా కార్డియాక్ మసాజ్, మౌత్ టు మౌత్ బ్రీతింగ్ మొదలు పెట్టాలి.



## మిగులుతారా?

అది పెళ్ళిళ్ళ సీజన్.

ఆ రేళ్ళ రాజా తల్లితో చాలా పెళ్ళిళ్ళకెళ్ళాడు అప్పటికే.

అతనికో సందేహం వచ్చింది.

"అమ్మా .. పెద్దయ్యాక నాకు పెళ్ళికూతుళ్ళెవరైనా మిగులుతారా?" అడిగాడు తల్లిని.

—కిషన (హైద్రాబాద్)

ఆ రాత్రి పడుకునేముందు డైరీలో రాసుకున్నాను.

'సరళ కనిపించింది.

తన ఇంటికి తీసికెళ్ళింది.

పాపం సరళ ....'

* * *

మర్నాడు పొద్దున్న....

ఫోంచేస్తుంటే శోభ అడిగింది.

"ఎవరా సరళ....?"

అమ్మ నన్ను తల్చుకుని ఉంటుంది. వలక మారింది.

నేనేం మాట్లాడలేదు.

"మిమ్మల్నే– ఎవరా సరళ?"

"ఇంకొకళ్ళ డైరీ.... ఆఖరికి మొగుడిదైనా సరే చదవడం సంస్కారం అనిపించుకోదు."

ఇది శోభ ప్రశ్నకి సమాధానంకాదని నాకు తెలుసు. కాని ... ఈ విషయంలో శోభ, నాకు మధ్య బాంబులు పేల్తాయి. నాకు తెలుసు షి ఈజ్ మేడాఫ్ ఎ డిఫరెంట్ మెటల్....

"ఇంతకీ ఆమెవరో చెప్పలేదు." శోభ రెట్టించింది.

"నాతో చదువుకుంది. జీవితాన్ని పాడుచేసుకున్న మనిషి ... చిన్న కనిపించింది. వాళ్ళింటికి రమ్మని బలవంత పెట్టింది. ఆమె మీద జాలికొదీ వెళ్ళాను...."

"ఆమంటే జాలేనా....? అహ– అసలే పాడైపోయిన మనిషికదా..."

ఆడదానిలో అసూయను అర్థంచేసుకోగల్ను కాని అనుమానాన్ని సహించలేను.... తోటి ఆడదానిమీద జాలేనా ఉండదు— ఏం మనుష్యులో?

నేనేం మాట్లాడలేదు.

అది శోభ పుటినరోజు....

ఆమెను హర్టుచెయ్యడం నాకిష్టంలేదు.

"..........

..........

..............." శోభ.

నేనేం మాట్లాడకుండా ఉండలేకపోయాను. గటిగానే సమాధానం చెప్పాను..

"..............

................

అన్నంలో చెయ్యి కడిగేసుకుని ఆఫీసుకెళ్ళి

---

ఇది చేసేముందు పేషంటు గుండె ఏ రెండుమూడు క్షణాల క్రిందటో ఆగిపోయి వుంటే– పేషంటు కాళ్ళనీ, చేతులీ అతని శరీరానికి 90° వుండేలా ఉంచితే కార్డియాక్ మసాజ్ చేయకుండానే వాటంతట హృదయస్పందన మొదలవుతుంది.

పేషంటు కాళ్ళూ, చేతులూ 90° ఎత్తడంవల్ల వెయిన్స్‌లో వున్న రక్తం, గురుత్వాకర్షణ శక్తిద్వారా గుండెకు చేరుతుంది. ఒక్కోసారి యీ రక్తప్రసారం కదలికే గుండెను కొట్టుకొనేలా చేస్తుంది.

దీనికి పదిహేను సెకండ్లకంటే ఎక్కువ వ్యవధి యివ్వకూడదు. ఇది లాభించకపోతే....

ఇనుప మంచంమీదగాని, కర్ర మంచంమీదగాని, లేకపోతే నేల మీదగాని పేషంటును వీపుమీద పడుకోబెట్టి, మెడ కొద్దిగా వెనక్కి వంచి, దవడ ఎముకని ముందుకు లాగి పట్టుకుని, నాసికారంధ్రాలు మూసి చికిత్సకుడు తన ఊపిరితిత్తులనిండా గాలి పీల్చి పేషంటు నోటిలోకి ఊదుతాడు. అలా ఊదినప్పుడు పేషంటు ఛాతీ పొంగాలి. అప్పుడు కార్డియాక్ మసాజ్ మొదలుపెట్టాలి.




ఛాతీ ప్రక్క ఎముకలు రెండు ప్రక్కలనించి వచ్చి ముందర పుల్‌స్కేలుకి రెండింతలు పెద్దప్పులోనూ, రమారమి అంత (12" స్కేలు) పొడవుగానున్న ఎముకను కలుస్తాయి దీన్నే స్టెర్నమ్ అంటారు. దీన్ని సమానంగా రెండు భాగాలుగా మీద సెరనమ్ అని, క్రింద స్టెర్నమ్ అని విభజించవచ్చు.

ఈ క్రింది స్టెర్నమ్‌ని చికిత్సకుడు తన కుడిచేయి అరచేతో గట్టిగా అదమాలి. ఇలా అదమడంవల్ల, యీ ఎముకకు వెనుకభాగంలో ఉండే గుండె స్టెర్నమ్, వెన్నుపూసకీ మధ్య అదమబడి, అందులో నిలచిన రక్తం గుండెనించి రక్తప్రసార మండలంలోకి చిమ్మబడుతుంది.

స్టెర్నమ్ మీదనించి చేతిని తొలగించగానే కుంచించుకున్న గుండె, తన వెనుకటి స్థితికి చేరుకుంటుంది. ఇది అలా అవుతూన్నప్పుడు వీనల బడ్ గుండెలోకి లాక్కొబడుతుంది.


ఈ కార్డియాక్ మసాజ్ నిముషానికి అరవైసార్లు చెయ్యాలి.

ఈ మసాజ్ చేస్తూన్న ప్పుడు కాళ్ళను 35లేక45 డిగ్రీల ఎత్తులో ఉంచితే గుండెకు తిరిగి వెళ్ళే రక్తానికి గ్రావిటీ తద్వారా ఎక్కువ లాభం కలుగుతుంది.

గుండెలో చలనం స్తంభించిన నిముషంలో యీ మసాజ్ మొదలుపడితే 98 శాతం నాలుగు నిముషాల ఆలస్యం తరువాత అయితే 50 శాతం ఏడు నిముషాల తర్వాత 8 శాతం మాత్రమే చాన్సు ఉంటుంది.

# ఒకసారి ఏమయిందంటే....

## అయ్యో... ఆటోగ్రాఫ్!




ఆరోజు కస్టమర్స్ ఎక్కువగా లేరు డిపార్ట్‌మెంటల్ స్టోర్సులో మేమంతా తీరిగా కూర్చుని మాట్లాడుకుంటున్నాము. సమయం ఉదయం పది కొండు గంటలవుతుంది

ఇంతలో ఓ కారు రయ్‌మంటూ వచ్చి సరిగ్గా మా స్టోర్సుకి ఎదురుగా ఆగింది. మాకు చాలా కోపం వచ్చింది ఎందుకంటే మా ఎమ్.డి. గారు, వేరే ఎవరైనా ఆఫీసర్స్ వస్తే వాళ్ళ కార్లని పార్కింగ్ ప్లేస్‌లో ఆపి లోపలికొస్తారు. అలాంటిది కారును పార్కింగ్ ప్లేస్‌లో ఆపకుండా సరాసరి మా కౌంటర్ దగ్గర ఆపేసరికి మాకు వళ్ళు మండిపోయింది.

కార్లోంచి తెల్లటియూనిఫాం వేసుకున్న డ్రయివర్ దిగి వెనుక డోర్ తీసి పట్టుకున్నాడు కార్లోంచి ఇద్దరు మగవాళ్ళు, ఇద్దరు స్త్రీలు దిగారు. నేరుగా మా స్టోర్సులోకి వచ్చారు మా కౌంటర్ పక్కనుండి వెళ్ళి లోపలంతా తిరుగుతూ చూస్తున్నారు.

ఆ ఇద్దరు మగవాళ్ళలో ఒకాయన సూట్లో వున్నాడు. ఎందుకో ఆయన్ని చాలాసార్లు చూశానని పించింది. పేరు కూడా తెలుసని పించింది. కానీ ఆ సమయంలో గుర్తుకు రాలేదు. వాళ్ళు మౌనంగానే వున్నారు. నాకు మాత్రం ఆయనెవరో తెలియడం లేదు.

ఇంతలో మా స్టాఫ్‌లో ఒకతను అలా వెళుతుంటే వాళ్ళు ఎవరని అడిగాను. అతను చెప్పిన జవాబు విని రెప్ప వేయడంమర్చిపోయి ఆయన ఎటు తిరిగితే నా కళ్ళను అటే తిప్పుతూ చూస్తూండిపోయాను.

ఆయనెవరో కాదు. ప్రఖ్యాత సినీనటుడు కృష్ణంరాజు, ఆయన సతీమణి, మరో పెద్దమనిషి, ఆయన భార్య వున్నాం. నేను అంతకు ముందు రోజే ఆయన చిత్రం 'అమరదీపం' చూశాను.

వాళ్ళంతా వెళ్ళిపోయాక గుర్తొచ్చింది ఆటోగ్రాఫ్ తీసుకోవాలని. అప్పటికే వాళ్ళకారు జామ్మంటూ దూసుకుపోయింది. నేను ఇప్పటికీ బాధపడుతుంటాను ఆటోగ్రాఫ్ తీసుకోనందుకు.

—వి.ఎన్. ప్రేమలత
(సికింద్రాబాదు) *

---

పోయాను. తర్వాత బాధపడ్డాను. ఆ ఒక్క రోజు శోభ మూర్ఖత్వాన్ని, మొండిదనాన్ని భరించాల్సింది.

సాయంత్రం పెందరాళే ఇంటికెళ్ళి శోభను సినిమాకి తీసికెళ్ళాలనుకున్నాను...

"ఈవేళ కూడా సరళ రమ్మందా?"

ఇంటికెళ్ళగానే ఎదురైన ప్రశ్న.

శోభకి ఎలా చెప్తే అర్థమవుతుంది. మొగుణ్ని అనుమానించడం తనని తాను అవమానించుకోడం కాదా?

అయినా ఆమెకు అర్థమయ్యేటట్టుగా చెప్పడానికి ప్రయత్నించాను. అనుమానం పిశాచం... అది పట్టుకుంటే ఓ పట్టాన వదలదు.

సినిమాకి వెళ్ళలేదు.

"..........."

"..........."

ఆ రాత్రి భోంచెయ్యకుండా ఇద్దరం డబల్ కాట్ మీద ఎడమొహం పెడమొహంగా పడుకున్నాం.

తాడు తెగేదాకా లాగడం శోభ నైజం.

* * *

ఆ రోజు నుంచి నేను శోభతో పడ్డవన్నీ బాధలే! అనుభవించినవన్నీ కష్టాలే!!

సరళ జీవితమంతా విడమర్చి చెప్పాను. నాకు ఆమెతో ఎలాంటి సంబంధం లేదన్నాను.... నాకు.

'ఒక్క పురుషుడు - ఒక్క స్త్రీ' అనే ప్రిన్సిపల్ మీద గొప్ప నమ్మకం వుందని చెప్పాను.

ఆఫీసులో మీటింగులున్నప్పుడల్లా నేను లేటుగా రావడం కొత్తకాదు— ఇప్పుడలాంటి మీటింగులవల్ల. ఇంటికి రావడం లేటయితే శోభ ముందుగా అడిగే ప్రశ్న....

"సరళ ఇంటికి వెళ్ళారా?"

ఆదివారం స్నేహితులంతా మురళి ఇంట్లో కలవడం. పిచ్చాపాటీ మాట్లాడుకోడం మాకు

మామూలే- ఈ విషయం శోభకి పెళ్ళయిన కొత్తలోనే తెల్సు. అయినా ఆదివారం ఉదయం టిఫిన్ తిని బయల్దేరుతుంటే శోభ అడిగే ప్రశ్న...

"సరళ ఇంటికా?"

విసిగి పోయాను. ఆమె అల్లా అడిగినప్పుడల్లా మౌనంగా ఊరుకోడం మొదలెట్టాను. కాని ఎన్నాళ్ళు....? నెలరోజులుగా అవే ప్రశ్నలు - అదే తంతు....

ఆవేళ సెలవు....

సెంట్రల్ ఆఫీస్‌కి ఓ రిపోర్టు పంపాల్సి వచ్చి నా అసిస్టెంటిని ఆఫీసుకి రమ్మన్నాను. ముందురోజే ఆ విషయం శోభకి చెప్పాను.

పొద్దున్నే లేపింది. స్నానంచేసి వచ్చేసరికి వేడివేడి ఇడ్లీ పెట్టింది. బట్టలేసుకుని బయల్దేరుతుంటే.

"ఆఫీసులో పనై పోగానే ఇంటికి వచ్చేస్తారా? సరళ వాళ్ళింటికి వెళతారా?" అంది.

నేనేం మాటాడలేదు. బైటికి వచ్చేసాను.

ఆఫీసులో బాగా లేటయిపోయింది. రిపోర్టు పూర్తయ్యేసరికి రెండయిపోయింది.


ఇంటికెళ్ళగానే ఎదురయ్యే ప్రశ్న....

ఆఫీసులోంచి బైటికొచ్చి, కాఫీతాగి, సిగరెట్ అంటించాను. వెడుతున్న ఆటోని పిలిచాను.

ఆటోలో ఎక్కాను... ఇంటికెళ్ళాలంటే ఏదో అలజడి. అయిష్టం... అదే రకమైన ఫీలింగో నాకే తెలియదు.

ఆటోడ్రైవర్ మీటర్ వేసి ప్రశ్నార్థకంలా ముఖంపెట్టి నాకేసి చూశాడు.

"సంజీవరెడ్డి నగర్ కాలనీ" అన్నాను. ఆటో ముందుకురికింది. ❋

Shruti/TVAS/821

ఆమోదిత డీలర్లు:

హైదరాబాద్: హైదరాబాద్ రేడియో హౌస్, ఆబిద్‌రోడ్; ఫోన్: 221687. మన్‌జోగ్ హోం సెంటర్, టెలిఫోన్ భవన్ వద్ద; ఫోన్: 224475; యునైటెడ్ సేల్స్ ఎంపోరియం; చిక్కడపల్లి; ఫోన్; 63448 శ్రీ విజయా ఎలక్ట్రానిక్స్, నల్లకుంట; ఫోన్; 63538. రావు అండ్ కంపెని నారాయణ గూడ; ఫోన్ 64847. భాటియా బ్రదర్స్ మలక్‌పేట; ఫోన్: 44716 మెట్రో టి.వి. సెంటర్; తిలక్‌రోడ్; ఫోన్: 223208 బాలాజీ ఎంటర్‌ప్రైజస్ హెచ్ ఎ ఎల్. ఆనిసిలరీ, బాలానగర్; ఫోన్: 261570. సికిందరాబాద్: స్వస్తిక్ కమర్షియల్ కార్పొరేషన్ రాష్ట్రపతి రోడ్ ఫోన్; 75974: నిజామాబాద్; వార్సా ఎంటర్‌ప్రైజస్ మున్సిపల్ కాంపస్, స్టేషన్‌రోడ్: విజయవాడ: రాజ్‌కమల్స్; రాజగోపాలాచారి రోడ్ ఫోన్; 75846 ఏ పి.